# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 23 అక్టోబరు, | 2025 | పేజీలు :06


## ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి వివేక్



**ప్రజాపక్షం/గజ్వేల్:** వర్గల్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి రూ 1 కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిని రాష్ట్ర మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా వైద్యాధికారి ధనరాజ్, ఆర్టీవో చంద్రకళ, పంచాయతీ రాజ్ ఎస్ఈ నరేందర్ రెడ్డి, ఈఈ చిరంజీవి చారి, డీఈ రవీందర్, తహసిల్దార్ రఘువీరారెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ, మాజీ ఎంపీపీ మోహన్, నేతలు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా గజ్వేల్ లో మంత్రి వివేక్ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

# ఫాంల్యాండ్ పేరుతో అక్రమ నిర్మాణాలు..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** సహజ సిద్ధ వాగులు, వంకలను పూడ్చివేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్టు అక్రమంగా రియల్టర్లు నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు కనీసం అక్కడికి తొంగి చూసిన పాపాన పోవడం లేదు. వివరాలలోకి వెళితే మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులోని సర్వేనంబర్ 26, 27, 32 లలో సుమారు 40 ఎకరాలలో ఎన్నో ఏండ్ల నుంచి పెద్దపెద్ద బండరాళ్లు, ఎత్తైన గుట్టలు, వాగులు, వంకలతో సహజ సిద్ధమైన ప్రకృతి సంపదతో రెవెన్యూ భూములున్నాయి. సికింద్లాపూర్ గ్రామ భూములు మనోహరాబాద్ రైల్వే స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉండడం, హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉండడంతో ఇక్కడ భూములకు విపరీతంగా డిమాండ్ ఉంది. సదరు భూములపై కన్నేసిన హైదరాబాద్ కు చెందిన రియల్టర్లు గ్రామ నాయకులతో మిలాఖత్ అయిపోయి భూములలో పాగా వేయడానికి ముందుకొచ్చి ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.





**అక్కడి వందలాది చెట్లను తొలగిస్తున్నా కనబడని అటవీ అధికారులు..**


పెండ్లిలకు, పేరంటాలకు పద్దెదు కట్టెలు అవసరం ఉంటేనే అనుమతులు తీసుకోవాలని చెప్పే అటవీ అధికారులకు సికింద్లాపూర్ గ్రామ శివారులో వందలాది చెట్లను తొలగించడం కనబడడం లేదా అని గ్రామస్థులు మండిపడుతున్నారు. రెవెన్యూ భూములలో కూడా చెట్లను నరకాలంటే ముందుగా రెవెన్యూ అధికారుల అనుమతులతో పాటు అటవీ అధికారుల అనుమతులు తప్పనిసరి. కానీ సికింద్లాపూర్‌లో వందలాది చెట్లను తొలగిస్తున్న విషయం రెవెన్యూ అధికారులకు గానీ, అటవీ అధికారులకు గానీ తెలియదా లేదా రియల్టర్లు అందించిన మామూళ్లకు ఆశపడి అక్కడికి వెళ్లడం లేదా అంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలంటేనే అనుమతులు తప్పనిసరి అని చెప్పే గ్రామ పంచాయతీ అధికారులకు సికింద్లాపూర్ శివారులో పెద్ద మొత్తంలో నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా రియల్టర్ల మనీ కవర్లతో సరిపెట్టుకుంటున్నారా అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మిణాలు చేపట్టిన పాంల్యాండ్ నిర్మాణాలకు కనీసం గ్రామ పంచాయతీ నుంచి నోటీసులు అందించకపోవడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రకృతి సంపద, నేల కూలుతున్న వందలాది వృక్ష సంపదపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తే మండల అధికారుల తప్పిదాలు రియల్టర్ల ఆగడాలు తేటతెల్లమవుతాయని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం చెట్లను నాటుతుంటే పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా అక్కడ రియల్టర్లు చెట్లను తొలగిస్తున్నా అటవీ అధికారులు కన్నెత్తి చూడని వైనం బయటపడుతుందని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# రైతులు దళారులను నమ్మి నష్టపోవద్దు

### స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రైతులు దళారులను నమ్మి నష్టపోవద్దనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఐకేపీ కొనుగోలు కేంద్రాలను గ్రామాలలో ఏర్పాటుచేస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూర్, మంగలిబండ తండా, జాఫర్‌గూడెం, వెల్ది గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గడిచిన 2 ఏళ్లలో రూ.1400కోట్ల నిధులతో ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల కళ్ల ముందు ఉంచుతానని ఆయన హామీ ఇచ్చారు. మండలంలోని ప్రతి తండాకు పక్కా రోడ్డు ఉండాలని రూ.30కోట్లతో అన్ని తండాలకు బీటీ రోడ్లు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిడిగొండ, ఫతేషాపూర్, మదారం మీదుగా ఖిలాషాపూర్ వరకు రూ.6కోట్లతో బీటీ రోడ్డు పనులు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. యాసంగిలో కూడా పటేల్ గూడెం చెరువు నింపి రఘునాథపల్లి రైతులకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకు ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజలందరు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, నాయకులు మహేందర్ రెడ్డి, నరేందర్, మండల అధ్యక్షుడు రవి గౌడ్, మార్కెట్ డైరక్టర్లు బాషు మియా, రమేష్, సిద్దేశ్వర్, ఆర్డీవో గోపిరాం, తహశిల్దార్ ఫణి కిషోర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

### రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

**ప్రజాపక్షం/హనుమకొండ :** పరమశివుడి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీక మాసోత్సవ వేడుకలు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వేయి స్తంభాల దేవాలయంలో జ్యోతి వెలిగించి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.అంతకముందు ఎమ్మెల్యే నాయిని దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి,ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతిని, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి. కార్తీక మాస పూజ కార్యక్రమాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్,ఆలయ కార్యనిర్వాహక అధికారి అనిల్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ,నాయకులు కుమార్ యాదవ్,నాగరాజుఉన్నారు.

# అంగరంగ వైభవంగా జీడికల్ బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/జనగామ:** అక్టోబర్ 4 నుండి 17 వరకు జరిగే జీడికల్ శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సశాలు అంగరంగా వైభవంగా నిర్వయించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులకు సూచించారు. బుధవారం జీడికల్ బ్రహ్మోత్సవాలపై అధికారులలో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ అక్టోబర్ 4 నుండి 17 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయా శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గుడి పక్కన ఆలయ ప్రహరీ గోడ నుండి గుండం వరకు మెట్లు, రెండు గుండాల వరు ఫెన్సింగ్, గ్రామం నుండి ఆలయం వరకు సిసి రోడ్డు, కళ్యాణ మండపం వద్ద పిచ్చి మొక్కల తొలగింపు, ల్యాండ్ లెవలింగ్, అటవి శాఖ అధికారులతో స్వామి నిత్య కైంకార్యానికి పూల తోట ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ సమీపం అంత పరిశుభ్రంగా చేసి నీడను ఇచ్చే చెట్లను పెట్టాలని, పచ్చదనంతో ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా మారేలా చూడాలని, సెంట్రల్ లైటింగ్, లాయిలెట్స్ అందుబాటులోకు తీసు



కురావాలని, నవంబర్ 3వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో జీడికల్ దేవస్థానంకు సంబందించి మాస్టర్ ప్లాన్ తయారు చేసశాశ్వత అభివృద్ధి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ప్రజల బాగస్వామం కూడా అవసరం అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ వివిధ శాఖల సమన్వయంతో జాతరను విజయవంతం చేస్తామని, పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు జనగామ ఆర్‌డిఓని స్పెషల్ నియమించామని, అలాగే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, సిసి రోడ్డు, మెట్లు, బుష్ క్లియరన్స్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కువ మంది శానిటేషన్ వర్కర్స్ ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉండేలా చూస్తామన్నారు. మెడికల్ సిబ్బంది, మెడిసిన్, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని, ఎక్కువ బస్సులు తీసుకునేలా ఆర్‌టిసి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శాశ్వతంగా ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ సమస్య రాకుండా చూడాలని, చైన్ స్నాచింగ్ జరగకుండా చూడాలన్నారు. క్లోరినేషన్ చేస్తూ ఉండాలని, రోజుకి 3 సార్లు టెస్ట్ చేస్తూ తాగు నీరు కలుషితంగా కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజమహేంద్రనాయక్, ఆర్‌డిఓ గోపిరాం, డిపిఓ స్వరూప, ఆలయ ఛైర్మన్ నరసింహులు, ఆలయ కార్య నిర్వాహన అధికారి వంశీ, డైరెక్టర్లు, విద్యుత్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం





**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నమస్తే తెలంగాణ దిన పత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా కమిటీ అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు,బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కొనుగోళ్లు సజావుగా జరిగేట్లు చూడాలి

**ప్రజాపక్షం/జనగామ:** పత్తి, ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు సజావుగా జరిగేట్లు చూడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, డైరెక్టర్ ఆఫ్ హార్టీకల్చర్ మాస్మీన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, సివిల్ సప్లయ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా యాస్మీన్ బాషా మాట్లాడుతూ ప్రతి పంటాప కొనుగోలు సజావుగా జరిగేటట్లు చూడాలన్నారు. కపాస్ కిసాన్ యాప్‌కు సంబందించి ఫ్లెక్సీలు, బ్యానర్లు రైతులు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా తీసుకున్న కపాస్ కిసాన్ ఆప్ నందు స్లాట్ బుకింగ్ నమోదుకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు మార్కెట్ యార్డుల యందు కొనుగోలు కేంద్రాల వద్ద అవగాహన కలిగే విధంగా ఏర్పాట్లుచేయాలన్నారు. ఈ సమీక్షలో జల్లా అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా వచ్చే నెల అక్టోబర్ 20 వరకు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో నిత్యం ఉదయం 6:30 నుండి 1:30 వరకు తిరిగి సాయంత్రం 4:00 గంటల నుండి 6:00 గంటల వరకు రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలు, దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం మరియు వైకుంఠ చతుర్ధశి రోజున సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో భక్తులకు మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు ఉచితంగా అందించనున్నట్లు ఈఓ తెలిపారు. ఆలయంలో ప్రతి రోజు సాయంత్రం 6:30 నుండి 8:30 వరకు లక్షబిల్వార్చన (లక్షపత్రి) పూజలు,ఆకాశ దీపం వెలిగించనున్నట్లు ఆయన తెలిపారు. వైకుంఠ చతుర్ధశి సందర్భంగా అక్టోబర్ 4న రాత్రి 11 గంటలకు స్వామి వారికి క్షీరాభిషేకం అనంతరం లింగోద్భవ పూజ,కార్తీకపౌర్ణమి సంద



ర్భంగా ఆలయంలో అక్టోబర్ 5 సాయంత్రం 4 గంటల నుండి సామూహిక సత్యనారాయణ వ్రతాలు, రాత్రి 7 గంటలకు జ్వాలా తోరణం జరుపనున్నట్లు తెలిపారు. బహుళ త్రయోదశి సందర్భంగా అక్టోబర్ 17 సాయంత్రం ప్రదోషకాలంలో నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ చేయనున్నట్లు తెలిపారు. త్రివేణి సంగమ తీరం వద్ద ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ముప్పనపల్లి దాతల సహాయనిధి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామానికి చెందిన ఇటుకల యశోద(36) వారం రోజుల నుండి జ్వరంతో బాధపడుతుండగా సీరియర్ గా ఉందని హన్మకొండలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ఐసియూలో చికిత్స పొందుతుంది. డాక్టర్లు టెస్టులు చేసి పరిస్థితి సీరియస్‌గా ఉందని తెలుపగా ఇప్పటి వరకు చికిత్స 1లక్ష ఖర్చయి, ఇంకా రూ.2లక్షలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పారు. యశోదకు ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి, ఒక అబ్బాయికి అంగవైకల్యం ముగ్గురు చిన్న పిల్లనే యశోద కూలి చేసే గాని పూట గడవని కుటుంబం కావడంతో ట్రీట్‌మెంట్‌కు దాతలు సహాయం చేసి ఆదుకోవాలని కొడుకు దీనస్థితిలో వేడుకోగా ముప్పనపల్లి సహయనిధి నిధి దాతల ద్వారా సేకరించి బుధవారం వరంగల్ హాస్పటల్‌లో ట్రీట్‌మెంట్‌గా తీసుకుంటున్న యశోదను పరామర్శించి రూ.10వేల సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు ఎండి ఫైజోద్దీన్, పాల్గొన్నారు.

## సిఐని కలిసిన శిక రవి

**ప్రజాపక్షం/వేలేరు:** ఇటీవలే నూతనంగా బదిలీపై ధర్మసాగర్ మండలపోలీస్‌స్టేషన్‌కు సిఐగా బదిలీపై వచ్చిన శ్రీధర్‌రావును కరుణాపూర్ గ్రామానికి చెందిన శిక రవి ,తాళ్లపల్లి చిన్న కలిశారు .ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ధర్మసాగర్ మండలపోలీస్‌స్టేషన్‌కు ఇటీవలే బదిలీపై వచ్చిన సిఐ శ్రీధర్ రావును కలిశామనితెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ట్రాక్టర్ యాజమాన్యం అక్రమ దందాకు తెరలెపుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు గుండ్లవాగు దెయ్యాలవాగు గౌరరం వాగు ప్రాంతాలైన చల్వాయి సోములగడ్డ రంగాపురం పసర నాగరం ప్రాంతాల నుండి ప్రతినిత్యం వందలాది ట్రాక్టర్ల యజమానాలు ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తోలుతున్నా



మని తహసిల్దార్ కార్యలయం పత్రాలు చూపిస్తూ ఇసుకను కుప్పలుగా పోసుకుంటూ అవకాశం వచ్చిందే తడవుగా అమ్ముకుంటూ కాసులు తీసుకుంటూ ఇసుక అక్రమ దందాను నడుపుతున్నారు మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీల పరిధిలో 477 ఇందిరమ్మ గృహాలు లబ్ధిదారులకు మంజూరు అయినాయి విటిలో నిర్మాణాలు పలు దశలలో కొనసాగుతున్నాయి వీటిలో నిర్మాణాలు ఇసుక రవాణ ఉచితం కావడంతో లబ్ధిదారులు తాము పలానా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తామని హౌసింగ్ పంచాయతీ అధికారుల అనుమతితో తహసిల్దార్ కార్యలయం నుండి అనుమతి పత్రాలను తీసుకోని అయా గృహాలకు ఇసుకను ఇందిరమ్మ ఇసుకలని చెప్పడమే కొంతమంది ట్రాక్టర్ యాజమాన్యం వారికి ఉన్న స్థలాలో కుప్పలు కుప్పలు గా ఇసుకను పోసుకొని అవసరానుగుణంగా విక్రయిస్తూ తేప్పలు తేప్పలు గా సంపాదిస్తున్నారు ఈ విషయమై తాసిల్దార్ స్పందిస్తూ ఇందిరమ్మ గృహా నిర్మాణలకు అవసరమైన ఇసుకను అందించాలని ఆదేశాలు ఉన్నందున తాము సంబంధిత శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రాలను అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ట్రాక్టర్ యాజమాన్యం అక్రమాలకు పాల్పడి కుప్పలు కుప్పలుగా ఇసుకను పోసుకుంటే తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారుప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇస్తున్నాం తాహసిల్దార్ సృజన్ కుమార్ఇందిరమ్మ గృహాల నిర్మాణం కోసం ప్రభుత్వ నిభందనలకు అనుగుణంగా గృహా నిర్మాణశాఖ పంచాయతీ రాజ్ పత్రాలను పరిశిలించి పత్రాలు ఇస్తున్నాం ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను అందించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కొనసాగిస్తున్నాం ట్రాక్టర్ యజమానులు అక్రమంగా పలు ప్రదేశాల్లో ఇసుక కుప్పలు పోసి విక్రయిస్తున్నట్లు దృష్టికి రావడం జరిగింది దీనిపై సిబ్బందితో ఇన్వెస్టిగేషన్ చేయిస్తున్నాం ట్రాక్టర్ యాజమాన్యం ఇసుకను అక్రమంగా నిలువ చేసుకున్నట్లు దృష్టికి వస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తప్పవు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** వరి కొతలు ప్రారంబమై 20 రోజులైన నేటికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు నామమాత్రమే జరుగుతున్నాయని ధాన్యం కొనుగోల్లును వేగవంతం చేసి రైతులకు నాణ్యమైన బార్‌దాన్‌తో పాటు అకాల వర్షల నుండి పంటను కాపాడుకునేందుకు టారెట్లను అందించాలని బిఅర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అయన బిఅర్ ఎస్ నాయకులతో కలిసి వ్యవసాయ మార్కెట్ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రం కొనుగోలు ప్రారంబించి 15 రోజులైన నేటికి కేవలం 2వేల 5 వందల క్వింటాల్ల ధాన్యం మాత్రమే కొన్నారని అన్నారు. కొనుగోళ్లు మొదలై 15రోజులైన కొన్ని మిల్లులకు అనుమతులు రాలేదని అన్నారు. అలాగే రైతులకు ప్యాడి క్లినర్లును సరిపడ ఇవ్వాలని అధికారులను కొరారు. ఇప్పటికైన అధికారులు వరిధాన్యం కోనుగోళుల్ను వేగం పెంచి రైతులకు సరైన సౌకర్యాలు కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల వికాస్, బొజ్జ హరీశ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## తూర్పు జయప్రకాశ్ రెడ్డిని కలసిన 2బిహెచ్‌కె అసోసియేషన్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి పసల్ వాది 2 బిహెచ్‌కె మెంబర్స్ అసోసియేషన్ ఫసల్వాడి ఆధ్వర్యంలో మంగళవారం నాడు డబుల్ బెడ్రూం సమస్యలసై చర్చించి‘‘ రోడ్ ’’ ‘‘డ్రైనేజ్ లైన్ ’’ ‘‘స్ట్రీట్ లైట్లు ’’ ఏర్పాటు చేయించాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## దొంగతనం కేసులో మహిళ అరెస్ట్

**ప్రజాపక్షం/కొండపాక :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడగండ్ల గ్రామానికి చెందిన మహ్మద్ తాహెర అనే మహిళను కుకునూర్‌పల్లి పోలీసులు దొంగతనం కేసులో అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొడకండ్లను చెందిన జూపల్లి లక్ష్మీ అనే మహిళ అక్టోబర్ 16న ఉదయం ఇంటికి తాళం వేసి కూలీ పనికి వెళ్లి సా యంత్రం తిరిగి రాగానే ఇంటి తాళం విరగబడి ఉండటం గమనిం చింది.బెడ్‌రూం బీరువాలో దాచిన బంగారం ఆభరణాలు కని పించకపోవడంతో కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చే సింది .దొంగలు ఐదు గ్రాముల బంగారు కమ్మలు, రెండు గ్రాములు బంగారు మాటీలు, 25 తులాల పెద్ద పట్టగోలుసులు, 14 తులాల చి న్న పట్టగొలుసులతో సహా మొత్తం 46 తులాల బంగారం ఎ త్తు కుపోయారని తెలిపారు.ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్ ఆ ధ్వర్యంలో పోలీసులుసిసి కెమెర ఫుటేజ్, టెక్నికట్ ఆధారాల ద్వారా నిందితురాలి కదరలికను గుర్తించి, కొడగండ్ల నుండి కుకునూరుపల్లికి ఆటోలో వచ్చి బస్ స్టాండ్ వద్ద బంగారం అమ్మే ప్రయత్నంలో ఉండ గా పోలీసులు పట్టుకున్నారు.నిందిరాలి వద్ద నుంచి ఏడు గ్రాముల బంగారుఆభరణాలు,39తులాలవెండివస్తువులుస్వాధీనం చేసుకున్నారు.

## అప్పం కిషన్‌ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/భూపాలపల్లి :కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్ జన్మదిన సందర్భంగా బుధవారం భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కిషన్ నిండు నూరేళ్లు ఆయురు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డి ఆదేశానుసారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా కొనుగోలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాపక్షం/పాలకుర్తి: పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాలకుర్తి సీఐ జానకి రామ్‌రెడ్డి, ఎస్ఐలు పవన్‌కుమార్, లింగారెడ్డి, సృజన్‌కుమార్, విద్యార్థులు, పాల్గొన్నా రు.

## డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తి రిమాండ్

ప్రజాపక్షం/దేవరుప్పుల: డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. బుధవారం ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన శుద్దపల్లి అనిల్ అనే వ్యక్తి ఈనెల 12న కొంగరి రాములు అనే వ్యక్తి వద్దకు అనిల్, ప్రశాంత్, శేఖర్ ముగ్గురు కలిసి రాములు వద్దకు వెళ్లి రూ.2వేలు డిమాండ్ చేసి ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించి డబ్బులు తీసుకోవడంతో బుధవారం అనిల్‌ను రిమాండ్ చేసి జనగామ కోర్టు యందు హాజరుపరుచగా అతనికి రిమాండ్ విధించి చర్లపల్లి జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూములను కాపాడండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి

ప్రజాపక్షం/గోవిందరావుపేట:చల్వాయి గ్రామంలోని 124/1/ఎ గల ప్రభుత్వ భూమిలో కొంతమంది భూ అక్రమన దారులు 50 ఎకరాలు అక్రమంగా స్వాధీనం చేసుకోని కబ్జా చేసుకోవడం జరిగింది దీనిపై అనేక మంది పేద ప్రజలు 1966 నుండి కాస్తులో ఉన్నప్పటికి వారాని భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని భూమి మీదకి రానివ్వకుండా భూకబ్జాకి పాల్పడడం జరిగింది ప్రభుత్వ భూమిని ఇద్దరు వ్యక్తులు 50 ఎకరాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది వీరేగాక ప్రభుత్వ భూమిలో ఆ ప్రాంతంలో అనేక మంది ధనిక రైతులు భూకబ్జాకి పాల్పడడం జరిగింది ఇట్టి భూమిల పై విచారణ జరిపించి చల్వాయి గ్రామంలో అట్టి భూములు పేదలకు చెందే విధంగా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేయటం జరిగింది ఇట్టి విషయం పై ఎమ్మార్వో రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోనట్టయితే ప్రత్యేక్ష పోరాటలకు దిగి పేద ప్రజలతో భూ అక్కమణ చేస్తామని హెచ్చరించడం జరిగింది. గతంలో ఈ భూమి విషయంలో తగాదా గొడవ అయితే పోలీస్ వారు ఎమ్మార్వో ఆఫీసులో ఇరు పక్షాలను బైండోవర్ చేయగా ఇరుపక్షాలను ఆరు నెలల పాటు భూమి మీదకు వెళ్ళవద్దని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పగా పేదలు భూమి మీదకు వెళ్లి కాస్తూ చేసుకుంటూ పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇట్టి విషయం పై ధనిక రైతులపై చర్యలు తీసుకోవాలని ఈ రోజు గోవిందరావుపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కన్నోజు సదానందం ,వెంకటస్వామి, రమేష్ ,నలిని రజిని సుభద్ర రైతులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించింది

### మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రజాపక్షం/సిద్దిపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తానని చెప్పి మాట తప్పినట్లు తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ రెండు వేలు ఇస్తానని చెప్పి రెండు వేలు ఇచ్చినట్లు వెల్లడించారు. బుధవారం నీలకంఠేశ్వరాలయంలో కాంగ్రెస్ నుండి బిజెపి నాయకులు పలువురు మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాజీ మంత్రి హరీష్‌రావు గులాభి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేటను దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సిద్దిపేటను మరింత అభివృద్ధిని చేసుకుందామన్నారు. సిద్ధిపేటలో తాగునీటి శాశ్వత పరిష్కారాన్ని చూపినట్లు తెలిపారు. మళ్లీ కెసిఆర్, బిఆర్ఎస్ అధికారంలోకి రావటాన్ని ప్రజలు కోరుకుంటున్నార న్నారు. 7వ వార్డులో కొత్త గా ఇండ్లు నిర్మించుకుంటే సంబంధిత వార్డు కౌన్సిలర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్నారు. వార్డు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. కొత్తగాపార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గుండు భూపేశ్, సంపత్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు మంజూరు

ప్రజాపక్షం/సంగారెడ్డి : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబందించి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్‌గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జానాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ ,ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 24 లక్షల సబ్సిడీకి డిపిసి ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ వర్గాల యువత పరిశ్రమల స్థాపనలో ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రా మెటీరియల్స్ సరఫరా ,భూకమతాల మంజూరు,విద్యుత్ కనెక్ష న్లు , ఇతర అనుమతులపై వచ్చిన దరఖాస్తులను సమీక్షిం చి పూర్తి అయిన ఫైళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జానాయక్ మాట్లాడుతూ టీజీఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జా రీ చేసే ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, (పిసిబి) హెచ్ఎండిఏ ,డిటీసీపీ ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్ ,ఎక్సైజ్ ,విద్యుత్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రజాపక్షం/సంగారెడ్డి : మంజీరా తీరాన పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టర్ సమావేశమందిరంలో మంజీరా నది తీరాన అభివృద్ధి చెందనున్న పర్యాటక అడ్వెంచర్ హబ్ ప్రాజెక్టు పనులపై కలెక్టర్ అధ్యక్షతన పంచాయతీ రాజ్ శాఖ విద్యుత్‌శాఖ, అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మౌంట్ ఎవరెస్టు అదిరోహకులు ట్రాన్సు సెంట్ ఆకాడమీ ఆఫ్ రాక్ క్లైంబింగ్ సంస్థ నిపుణులు పి అన్విత ఎస్ ఆనంద్ కుమార్ పూర్ణ డ్యామ్ పై సాహస క్రీడలు ( అడ్వాంచర్) పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మంజీరా డ్యామ్ ను సాహస క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గల అవకాశాలను వారు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి మంజీరా నది తీరంలో ఉన్న ప్రకృతి వైభవాన్ని వినియోగించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అడ్వెంచర్ హబ్ ద్వారా జల క్రీడలు,బోటింగ్, క్యాంపింగ్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాలు ప్రారంభమైతే జిల్లా పర్యాటకులకు కొత్త ఆకర్షణగా మారుతుందని తెలిపారు. మంజీరా తీరాన అవసరమైన మౌలిక వసతులైన రహదారి, విద్యుత్ కనెక్షన్, నీటి సరఫరా భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రూపకల్పనలో పర్యావరణ పరిరక్షణకు ప్రాదాన్యం ఇవ్వాలని సహజ వనరులపై ప్రభావం లేకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తదుపరి దశలో ప్రాజెక్టు అమలుకు సంబందించిన సాంకేతిక ప్రణాళిక ను సిద్ధ చేసి ప్రభుత్వానికి సమర్పించాలని స్థానిక యువతకు ఉపాది అవకాశాలు కల్పించేలా ప్రణాళిక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మంజీరా అడ్వెంచర్ హబ్ స్థాయిలో అమలు చేయబడితే సంగారెడ్డి, జిల్లాలో పర్యాటక అభివృద్ధికి నూతన దశ దరంభమవుతుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్‌రావు, పంచాయతీ రాజ్ శాఖ అదికారులు ,విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కురవిలో డిసిసిబి బ్యాంకు బ్రాంచ్ మంజూరు

### హర్షం వ్యక్తం చేస్తున్న కురవి మండల ప్రజలు



ప్రజాపక్షం/మహబూబాబాద్ :మహబూబాబాద్ జిల్లా కురవి మండల ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేరింది. కురవి మండల కేంద్రంలోడిసిసిబి బ్యాంకు బ్రాంచ్ మంజూరైనట్లు అధికారికంగా ప్రకటించడంతో గ్రామీణ ప్రాంత ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగాడిసిసిబి బ్యాంకు సిఇఒజీర్ సుల్తాన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి డి. వై. గిరి మాట్లాడుతూ మండల ప్రజల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమైందని, రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారవేత్తలు, ఉద్యోగులు అందరికీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తట్టుపల్లి గ్రామ నాయకులు కోటోజు బ్రహ్మం, గట్ల జగన్, అంతటి యాలాద్రి, దొంతు రాజేశ్వర్, బుక్కరాజు శేఖర్ తదితరులు పాల్గొని డీసీసీబీ బ్యాంక్ సీఈఓ సుల్తాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా కురవి మండల కేంద్రంలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి



ప్రజాపక్షం/కొడకండ్ల: ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని జిల్లా కెజికెఎస్ కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గౌడ సంఘం కార్యాలయంలో కెజికెఎస్ మండల అధ్యక్షులు నర్మెట శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకట మల్లయ్య పాల్గొని కెజికెఎస్ జిల్లా 3వ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వెంకట మల్లయ్య మాట్లాడుతూ కాటమయ్య సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ.10లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలన్నారు. కల్లుగీత కార్మికులందరికీ వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని సూచించారు. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర, తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని, నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని, గౌడ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రమౌళి, మండల గౌరవ అధ్యక్షులు సోమయ్య గౌడ్, నాయకులు శ్రీనివాస్, నర్మెట శ్రీనివాస్, మల్లయ్య, ఉప్పలయ్య, రాము, వెంకన్న, సమ్మయ్య, వెంకన్న, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి సోషల్ మీడియా కీలకం

ప్రజాపక్షం/పాలకుర్తి: పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా అతి ముఖ్యమైన ఆయుధమని టిపిసిసిఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాలకుర్తి, కొడకండ్ల మండలాల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలకు చేరవేయడం ప్రతి సోషల్ మీడియా కార్యకర్త ధర్మమన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార స్వామి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు జనార్ధన్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల శిబిరం

**ప్రజాపక్షం/నాగురు వెంకటాపురం:** ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మరికాల సబ్‌సెంటర్ పరిధిలోని కొత్తూరు, రామాంజపురం గ్రామాల్లో మాతాశిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్ నేతృత్వంలో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భాస్కర్ చంటి పిల్లల తల్లులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. శిబిరంలో గర్భిణీలు, బాలింతలు, క్షయవ్యాధిగ్రస్తులు తదితరులను పరీక్షించారు. రక్తపోటు, మధుమేహం ఉన్న వారికి నెలవారీ మందులు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలకు ఐరన్ మాత్రలు అందజేశారు. శిబిరంలో మొత్తం 42 మంది పరీక్షలు చేయించుకున్నారు, వీరిలో గర్భిణీలు 6, బాలింతలు 4, క్షయవ్యాధి రోగి 1, రక్తపూత సేకరణ 2, ఆర్డిటి పరీక్షలు 2 నిర్వహించగా, ఫలితాలు నెగెటివ్‌గా వచ్చాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత విద్యాభివృద్ధికి కాఫడ్ అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నాగురు వెంకటాపురం:** వెంకటాపురం మండలంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో యువత విద్యాభివృద్ధి పై అవగాహన సదస్సు కాఫడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు, కళాశాల లెక్చరర్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కాలేజీకి హాజరు కావాలని, చదువుపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తు సాధించాలని సూచించారు. లూర్దు రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించే వరకు పట్టుదలగా ఉండాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 90 మంది విద్యార్థులు, కళాశాల లెక్చరర్లు, కాఫడ్ కోఆర్డినేటర్లు ,యానిమేటర్లు , పాల్గొన్నారు.

## చెరువు కట్ట మరమ్మతు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/మల్హర్ :** మండల కేంద్రమైన తాడిచర్ల లోని గత కొద్ది రోజుల క్రితం తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు ఊర చెరువు మరమ్మతు పనులు చేపట్టాలని తాడిచెర్లలోని బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తులు రైతుల అభ్యర్థన మేరకు ఊర చెరువు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. రెండు రోజుల నుంచి చెరువు కట్ట మరమ్మత్తు పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే చెరువు కట్టపై ఉన్న తుమ్మ చెట్లను తొలగించి కట్టను రోడ్డు వెడల్పు చేస్తున్నారు. పనులు వేగంగా చేపట్టడం పట్ల గ్రామస్తులు, రైతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం డిఎపిఅర్సిలు వెంటనే ప్రకటించాలి

టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు ఏళ్ళుగడిచిపోయి నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఎ లు (డియర్ నెస్ అలవెన్స్) పిఆర్సి (పే రివిజన్ కమిషన్) లను తక్షణమే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టీఎస్ యుటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన (డియర్ నెస్ అలవెన్స్) డిఎ పే రివిజన్ కమిషన్ (పిఆర్సి) లను తక్షణమే ప్రకటించి ఉద్యోగులను సంతోషంగా ఉంచాలని మండల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మండల అధ్యక్షులు గుండం పురుషోత్తం మాట్లాడుతూ, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డిఎ లు అలా ఇవ్వకుండా పాత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ప్రభుత్వం కూడా అదే ధోరణి అవలంబిస్తుంది. డిఎ లు ప్రభుత్వ పాలకులు మర్చిపోయిన దాఖలుగా అగపడుతున్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ముందు ఉన్నందున వెంటనే 5 డిఎ లు పెండింగ్లో ఉన్నందున అన్ని డిఏలు ప్రకటించాలని అదేవిధంగా పిఆర్సి 2023 జూలై నుండి ఇవ్వాల్సి ఉండగా దాన్ని కూడా మర్చిపోయారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులకు రావలసిన డిఏలు గాని పిఆర్సి లు గాని ఆర్థికపరమైన అంశాలను ఇబ్బంది పెట్టకుండా ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

బిసి నాయకులు

**ప్రజాపక్షం/గూడూరు;** వరంగల్ జిల్లా కరీంబాద్ ఉర్సు కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పూలే విగ్రహాన్ని కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు పెద్దకాసు కుమారస్వామిబిసిజేఏసి గూడూరు మండల చైర్మన్ చిర బిక్షపతి మండల కన్వీనర్ కట్ల విష్ణు డిమాండ్ చేశారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన కు నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.ఈసందర్భంగా జేఏసి చైర్మన్ చిర బిక్షపతి కుమారస్వామి మాట్లాడుతూ భారతదేశ సంఘ సంస్కరణ కర్త అనగారిన వర్గాలకు విద్యను అంకురార్పణ చేసిన చేసిన పూణ్యమూర్తి మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహాన్ని కూల్చడం బీసి సమాజాన్ని కించపరచడమైన చర్య అని అభివర్ణించారు.ఇలాంటి చర్యలు మరల పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కూల్చిన విగ్రహాన్ని అదే స్థలంలో కొత్త విగ్రహాన్ని ప్రభుత్వం నిర్మిణం చేపట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం నాయకులు జెఏసి నాయకులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

టిఎజిఎస్ జిల్లా కార్యదర్శి గొంది రాజేష్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలో జరిగిన కొమురం భీమ్ జయంతి సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ మాట్లాడుతూ నిజాం నవాబ్ కి వ్యతిరేకంగా అడవి బిడ్డల హక్కుల కోసం మిలిటెంట్ పోరాటాలు చేసి నిజాం నవాబ్ ని ఎదిరించిన ఘనత కొమురం భీమ్ ది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు జల్ జంగిల్ జమీన్ హమారా హై అనే నినాదాన్ని సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుంది అని అన్నారు నిజాం నవాబ్ భూ ఆక్రమణలకు దోపిడికి వ్యతిరేకంగా ఆదివాసి ప్రజానీకాన్నీ చైతన్య పరిచి దళాలుగా ఏర్పాటు చేసి నిజాం పై వీరోచిత పోరాటాలు చేసి ఆదివాసి జాతి కోసం పోరాడారని అన్నారు భవిష్యత్తులో కొమురం భీమ్ స్ఫూర్తితో ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం ఆదివాసి ప్రజలంతా ఉద్యమించాల్సిన అవసరముందని ఆయన అన్నారు కొమురం భీమ్ పోరాట ప్రాణత్యాగ ఫలితమే ఈ రోజు ఆదివాసీలు అనుభవిస్తున్న రాజ్యాంగ హక్కులు ఫలాలు అని కొనియాడారు కొమురం భీమ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఐక్యమతంగా ఉండి ఆయన ఆశయ సాధన కోసం కలిసి పోరాడలమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి,ఉపాధ్యక్షులు తోలేం కిష్టయ్య ,పూనెం నాగేష్ ,ప్రభాకర్ చిరంజీవి అల్లెం ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 'జల్ జంగిల్ జమీన్'నినాదంతో నిజాం సర్కారును గడగడలాడించిన వీరుడు కొమరం భీం

సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామయ్య



**ప్రజాపక్షం/గూడూరు;** జెల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం సర్కార్ను గడగడలాడించిన వీరుడు కొమరం భీం అని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పర్షాంది రామయ్య అన్నారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కొమరం భీం ఎస్సార్ న్ శంకరన్ జయంతులను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈసం సరేందర్ రావు హాజరై మాట్లాడుతూ గుండు బొబ్బిలి కొమరం భీం ఆదివాసి సమాజానికి హక్కులను సాధించిన మహావీరుడని వారు అన్నారు.ఎస్ ఆర్ శంకర్ గిరిజన సమాజానికి పాఠశాలలు ఏర్పాటు చేశారని ఈసందర్భంగా గుర్తు చేశారు.సాంఘిక సంక్షేమ శాఖలో గురుకులాలను తెప్పించి వెనుకబడిన తరగతులు అందరికీ విద్యను అందించిన మహనీయుడు ఎస్సార్ శంకరన్న అన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా కార్యదర్శి వెంకన్న మండల కార్యదర్శి బాలయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం 125 జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలోని బుధవారం కొమరం భీం 125 జయంతి వేడుకలు ఆదివాసీ సంఘాల నాయకులు అంగరంగా వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు నల్లబోయిన లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, జల్ జంగిల్ జమీన్ అంటూ భూమికోసం భుక్తి కోసం ఆదివాసుల హక్కులకై పోరాడి అసువులు బాసిన అమర వీరుడు కొమరం భీమ్ జయంతులు వర్ధంతులు ప్రతి గూడెం ప్రతి గ్రామాన జరుపుకోవాలని ఆదివాసీ సంఘాల తరుపున కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు మద్దెల అంజయ్య చింత కృష్ణమూర్తి, పొద్దెం మల్లికార్జున్, పొదెం నాగేష్, తాటి నాగరాజు, పూనెం రాములు, కుర్సం రమేష్, మహిళ నాయకురాలు ఇరుప అరుణ , తోలేం సొమ్య వాసం అన్నపూర్ణ, పున్నెం ప్రశాంత్, సోయం ఈశ్వరయ్య, పొదెం సుధాకర్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## జనగామ నుండి శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**ప్రజాపక్షం/జనగామ:** కార్తీక మాసం సందర్భంగా జనగామ నుండి పలు శైవ క్షేత్రాలకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందని డిపో మేనేజర్ ఎస్ స్వాతి తెలిపారు. బుధవారం ఆమె ఒక ప్రకటన చేస్తూ పంచారామాలైన అమరావతి, భీమవరం , పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట దర్శణ నిమిత్తం ఈ నెలలో డిలక్స్ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు ఇతర పుణ్య క్షేత్రాలైన అరుణాచలం, శ్రీశైలం, వేములవాడ కొమురవెల్లి మొదలగు పుణ్య క్షేత్రాలకి కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని ఈ అవకాశాలను యాత్రికులు వినియోగించుకోవాలని కోరారు. వివరాల కోసం 99481 64 847, 97016 62166,7981951562 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఆయుష్మాన్‌లో ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు



**ప్రజాపక్షం/జనగామ:** జనగామలోని ఆయుష్మాన్ హాస్పటల్ ఆధ్వర్యంలో బుదవారం ఉచిత బోన్ మినరల్ డెన్సిటి పరీక్షలు నిర్వయించారు. ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో అవసరార్ధులకి ఎముక సాంద్రత పరీక్షలు నిర్వయించారు. ఈ పరీక్షల ద్వారా శరీరంలోని ఎముకల యొక్క గట్టితనం, పెలుసుతనం నిర్థార్ధ చేసుకొని దాని ద్వారా ఎముకల ఆరోగ్య స్థితి అయిన సాంద్రత, ఘన పరిమాణం తెసుకోవడం జరిగింది. ఈ పరీక్షలు చేయడం ద్వారా శరీరంలోని ఎముకల యొక్క గట్టితనాన్ని పెంచుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఆరోగ్యకరమైన జీవితాన్ని మెరుగు పర్చుకోవడం కోసం ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి యాజమాన్యం నుండి జైన రమేష్ మాట్లాడారు. ఇలాంటి సేవలు అందించడం వలన అవసర్ధారులు తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ అభిలాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల కేటాయింపు

**ప్రజాపక్షం/గీసుకొండ:** రైతులకు రూ. 10.18 లక్షల సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల కేటాయింపు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటాతో సంయుక్తంగా చేపట్టిన వ్యవసాయ యంత్రాల ప్రోత్సాహక ఉప మిషన్‌లో భాగంగా గీసుకొండ మండలంలోని రైతులకు మొత్తం రూ. 10.18 లక్షల సబ్సిడీ విలువ గల 167 వ్యవసాయ యంత్రాలు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో మొక్కల సంరక్షణ పరికరాలు బ్యాటరీ/ఫుట్/మ్యాన్యువల్ స్ప్రేయర్లు 133 యూనిట్లకు రూ. 1.33 లక్షలు సబ్సిడీ(జనరల్. 98, ఎస్సీ 24, ఎస్టీ 11. పవర్ న్యాప్‌సాక్ స్ప్రేయర్లు/పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 28 యూనిట్లకు రూ. 2.80 లక్షలు సబ్సిడీ జనరల్ 18, ఎస్సీ 6, ఎస్టీ, స్వయం నడిచే పరికరాలు పవర్ వీడర్స్ 1 యూనిట్ రూ. 0.35 లక్షలు జనరల్ 1. బ్రష్ కట్టర్లు 2 యూనిట్లకు రూ. 0.70 లక్షల సబ్సిడీ జనరల్ 1, ఎస్సీ 1. పవర్ టిల్లర్లు 1 యూనిట్‌కు రూ. 1 లక్ష సబ్సిడీ జనరల్ 1, పంట కోత పరికరాలు స్ట్రా బేలర్లు 2 యూనిట్లకు రూ. 4 లక్షల సబ్సిడీ జనరల్ 1, ఎస్సీ 1. చిన్న, సన్నకారు, మహిళా రైతులకు, ఎస్సీ/ఎస్టీ రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం నింపి పాస్‌పోర్ట్ సైజు ఫోటో, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను జతచేసి ఈనెల 30 లోపు సమర్పించాలన్నారు. గడ్డి కట్టలు కట్టే యంత్రానికి దరఖాస్తు చేయాలనుకునే రైతులు ట్రాక్టర్ ఆర్‌సీ జతచేసి రైతు వేదికల్లో ఏఈఓలకు అందచేయాలన్నారు.

## ఎన్నికల ప్రచారంలో సురేందర్ రాథోడ్



**ప్రజా పక్షం/రాయపర్తి:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు భూక్య సురేందర్ రాథోడ్ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపే ధ్యేయంగా బుధవారం మధురానగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు

**ప్రజా పక్షం/నెక్కొండ:** ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ జయంతిని నెక్కొండలో ఘనంగా జరుపుకున్నారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి, సిపిఐ మండల బాధ్యుడు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కందిక చెన్నకేశవులు, బీఆర్ఎస్ నాయకుడు కొమ్ము రమేశ్‌యాదవ్‌లు వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా సంఘాలు, యువజన సంఘాల సభ్యులు భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భీమ్ జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన త్యాగాలను స్మరించుకున్నారు.

## చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించాలనితెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ (జడ్జి) చిలుకమారి పంచాక్షరీ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఎం.జె.పి స్కూల్ అలాగే కస్తూర్బా స్కూల్, గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన విలేజ్ లీగల్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ ను చిలుకమారి పంచాక్షరీ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో కలిసి వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్, తరగతి గదులను జడ్జి పరీశిలించారు. అనంతరం పంచాక్షరి జడ్జి మాట్లాడుతూ, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంచి నాణ్యతమైన భోజనం తో పాటు మంచి చదువు బోధించాలని, స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. అలాగే భవిష్యత్తులో మీరు ఏ లక్ష్యం కోసం చూస్తున్నారో ఆ లక్ష్యం అందే వరకు ఉన్నత మైన చదువులు చదివి మీ లక్ష్యాన్ని చేరుకోవాలని జడ్జి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పి.ఎల్.వి మంగళపల్లి శ్రీనివాస్,ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయుల కళా వైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ , నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు. ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్ పుష్ప గుచ్చముతో ఆహ్వానం పలికారు. అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్నిఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు. ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు. ఇరువురు చైర్మన్‌లు మాట్లాడుతూ చా రిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు. రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు. ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామశింగేశ్వరుడి (శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని చెప్పారు.రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డిఈ లు సదానందం, భాస్కర్, ఏ ఎస్ కళ్యాణ్ శేఖర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## 24న ఇందిరా పార్క్ వద్ద ధర్నా



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** బిసి రిజర్వేషన్ 42 శాతం బి ల్లు ను 9 షెడ్యూల్డ్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరనున్న ధర్నాను విజయవంతం చేయాలని జెఎసి చైర్మన్ పైడిపల్లి రమేష్ పి లుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిసిజెఎసి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిసి జెఎసి కమిటి చైర్మెన్ పైడిపెల్లి రమేష్ మాట్లాడుతూ, ఈ ధర్నాకు జస్టిస్ ఈశ్వరయ్య, చిరంజీవులు, డా॥ విశారాధన్ మహారాజ్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. బిసిరిజర్వేషన్ 42 శాతం బిల్లు ను 9షెడ్యూల్డ్ లో చేర్చాలని డిమాండ్ తో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని, జిల్లాలో ఉన్న బిసిసంఘాల నాయకులకు, వివిధ కుల సంఘాల నాయకులు, ఎస్‌సి, ఎస్‌టి, సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బిసి జెఎసివర్కింగ్ ఛైర్మెన్ గట్ల రాజన్న, కన్వీనర్లు జోగ బుచ్చన్న, కో కన్వీనర్లు బర్ల గట్టయ్య,క్యాతరాజు సాంబమూర్తి, అమృత అశోక్, కో ఆర్డినేటర్ శేఖర్ నాని, కమిటి సభ్యులు తాటికంటి రవి కుమార్, కొండపర్తి ఇస్తారీ, యాదండ్ల గటయ్య, యూత్ నాయకులు పూర్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



**ప్రజాపక్షం / వరంగల్ :** అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ పరిధిలోని దర్మారం సబ్ సెంటర్, యుపిహెచ్సి కాశీబుగ్గ లో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ సెషన్స్ ను పర్యవేక్షించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి ఉండి తమ బిడ్డల ఆరోగ్యం కోసం వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ను తమ పిల్లలకు ఇప్పించాలని అన్నారు. అదేవిధంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, నిలువ ఉంచిన ఆహారం కాకుండా వేడి ఆహారాన్ని భుజించాలని తద్వారా అంటువ్యాధులు, కీటక జనిత వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు తగు పౌష్టిక ఆహారం తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలని, ఆరోగ్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్యాధికారులు, సిబ్బంది అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయుటకు పనిచేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్య సిబ్బంది కిరణ్ కుమార్, సదానందం, స్థానిక ఏఎన్ఎం కళావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తకం విద్యార్థులలో జ్ఞానాన్ని నింపుతుంది



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఒక పుస్తకం ఎంతో మంది విద్యార్థులలో జ్ఞానాన్ని నింపుతుందని మన అవసరం తీరాక ఇతరులకు ఉపయోగపడేలా పుస్తకాలను గ్రంథాలయాలకు విరాళంగా అభినందనీయమని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. బుధవారం హనుమకొండకు చెందిన పిన్నింటి అశోకరావు సుమారు 30 వేల రూపాయల విలువైన వైద్యశాస్త్ర పుస్తకాలను కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సంధ్య సమక్షంలో మెడికల్ కాలేజీ లైబ్రరీకి అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ రావు మాట్లాడుతూ తమ కుమారుడు డాక్టర్ రాకేష్ హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ నిపుణులుగా వైద్య సేవలు అందిస్తున్నారని అతను విద్యార్థిగా ఉన్నప్పుడు ఉపయోగించిన పుస్తకాలను ఆయన సలహా మేరకు మెడికల్ కళాశాలకు అందించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం



**ప్రజాపక్షం/రాయపర్తి:** పేదలను ఆదుకోవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కేశపురం గ్రామంలో చిలుముల ఎల్లయ్య, తాటి కనకలక్ష్మి, కొత్తూరు గ్రామంలో బీమని బుట్టయ్య, కందికట్ల కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అనంతరం మైలారం గ్రామంలో కోల రాజు కుమారునికి ఇటీవల గుండె ఆపరేషన్ అవ్వగా వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న గాడిపెల్లి మైబా, చిర్ర ఎల్లమ్మలను పరామర్శించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలను ఆదుకోవడమే తమ లక్ష్యమన్నారు. నిరుపేదలకు ఎల్లపుడు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసుఫ్, గారె నర్సయ్య, పెరటి యాదవరెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, గబ్బెట కొమురయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిని బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మద్దలపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కల్యాణ్, మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, చిర్ర మల్లయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎండీ నయీం, ఎండీ అఫ్రోజ్, పాల్వంచ కోటేశ్వర్, కాంచనపల్లి వజనరాణి, ఎండీ మహమూద్, ఎండీ ఫిరోజ్, షేక్ రఫీ, పీరని ప్రవీణ్, ఐత అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రాగిజావ, నోట్ పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా అల్పాహారంలో భాగంగా రాగిజావ అందించే కార్యక్రమాన్ని కళాశాలలో బుధవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో భాగంగా రాగి జావా ఓట్స్, బార్లి జావా, మక్కా గట్క, జొన్న గట్కా, వంటి ఉప ఆహార పదార్థాలను తన స్వంత ఖర్చులతో అందిస్తానని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరై బాగా చదువుకోవాలని వారి ఆకలి కొంత తీర్చాలని ఉద్దేశంతో తన వంతు సహకారం అందిస్తున్నానని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ముఖ్యఅతిథిలుగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అల్లాదుర్గం శాఖ ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పవిత్ర లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహారెడ్డి, శ్యామ్ రావు శివకుమార్, రవీందర్, ప్రవీణ్ కుమార్, సిబ్బంది జ్ఞానేశ్వర్, అహ్మద్, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల కోసం ఎదురుచూపులు

### చెక్కులు పంపిణీ చేయాలని వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద పేదింటి ఆడపడుచుల కోసం కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చింది. ఒక ఆడపిల్ల పెళ్లి చేసే తండ్రి కి కొంతమేర భరోసా గా కల్యాణ లక్ష్మి ఉపయోగపడుతుంది. ఈ మేరకు నిజాంపేట మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదింటి తల్లి దండ్రులు ఆడబిడ్డకు పెళ్లి చేశారు. కల్యాణ లక్ష్మికి అప్లై చేసినప్పటికీ సుమారు ఐదు, ఆరు నెలలుగా చెక్కులు పంపిణీ చేయడం లేదు. ఇది అధికారుల నిర్లక్ష్యమా..! ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా...! అనే సందేహాలు ప్రజల్లో మొదలయ్యాయి. కల్యాణ లక్ష్మి చెక్కుల కొరకు లబ్ధిదారులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తూ ఉన్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కల్యాణ లక్ష్మి చెక్కులను అందివ్వాలని వేడుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండల కేంద్రం లోని బుడగ జంగాల కాలనీలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదవారి అందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ బేతయ్య తదితరులు ఉన్నారు.

# పోలీసుల కుటుంబాలను కాపాడుకోవడం మన బాధ్యత





### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పోలీస్ ఐఎంఎ, ఎన్ఎంజె, క్యాన్సర్, ఇన్స్యూట్యూట్ హైద్రబాద్ సంయుక్త ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పోలీసు కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన కాంప్రెన్సీవ్ హెల్త్ క్యాంపును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పోలీసులను, వారి కుటుంబాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రభుత్వం సమాజ బాధ్యతతో ప్రజల ఆరోగ్యం, విద్య వైద్యంకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీసు కుటుంబాల కోసం కాంప్రెన్సీవ్ హెల్త్ క్యాంపు ను నిర్వహించడం చక్కని ఆలోచన అన్నారు. 13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్‌లు ఈ హెల్త్ క్యాంప్‌లో పాల్గొంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాల వరకు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. సామాన్యుడికి భారం కాకుండా అందరికి అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పోరేట్ వైద్యం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి రోజు డయాలసీస్ రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో 160 డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రతి 30 కిలోమీటర్ ల పరిధిలో డయాలసీస్ సెంటర్‌ల ఏర్పాటు కు మరో 80 కేంద్రాలను ఏర్పాటు చేసి ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వెల్లడించారు. త్వరలో 80 ట్రామా సెంటర్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైవే లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి గోల్డెన్ ఆవర్ ను దృష్టిలో పెట్టుకొని అక్కడ ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేసి కిమో థెరఫి అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపు లో ఏర్పాటు చేసిన అన్ని విభాగాలను పరిశీలించారు. కియోస్క్ ద్వారా మంత్రి బిపి చెక్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చేర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్య ,ఎస్పీ పరితోష్ ఫంకజ్, ప్రముఖ వైద్యులు డా. కిరణ్ కుమార్, ఐఎంఎ జిల్లా అద్యక్షులు డా. రాజు గౌడ్, సెక్రటరీ డాక్టర్ ఆనంద్, ,డా. శ్రీదర్, డా. శ్రీహరి, లు జిల్లా పోలీసు అధికారులు వారి కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# టిజిఐఐ సినిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీజీఐఐసి ప్రాజెక్టులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న (నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మ్యానుప్యాక్చరింగ్ జోన్) నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో సంగారెడ్డి జహీరాబాద్ డివిజన్లో జరుగుతున్న టీజీఐఐసి నిమ్జ్ భూసేకరణ పనులపై ఆయా డివిజన్లో ఆర్డీఓలు రెవెన్యూ అదికారులు టీజీఐఐసి అదికారులు ,నిమ్జ్ అదికారులతో భూ సేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు.

నిమ్జ్ ప్రాజెక్టు మొదటి దశ ఏర్పాటు కోసం టీజీఐఐసి ఆద్వర్యంలో ఇప్పటి వరకు 1501ఎకరాల భూమి సేకరణ జరిపి నిమ్జ్ అధికారులకు అప్పగించినట్లు మిగిలిన భూమిని సైతం త్వరలో నిమ్జ్‌కు అప్పగించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. టీజీ ఐఐసి ప్రగతి నివేదిక త్వరలో సమర్పించనున్నట్లు తెలిపారు. ఆ లోపు భూసేకరణ పనులు వేగవంతం అయ్యేలా రెవెన్యూ టీజిఐఐసి నిమ్జ్ అధికారలు సమన్వయంతో పనిచేసి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణకు అవసరమైన నిధుల అంశాన్ని టీజీఐఐసి ద్వారా తక్షణం చెలించేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

భూసేకరణకు నిధుల కొరత లేదని తెలిపారు. ఇప్పటి వరకు టీజీఐఐసి నిమ్జ్ ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన రైతులకు ప్యాకేజీల ప్రకారం పరిహారం అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ ప్రత్యేకాధికారి విశాలాక్షి, సంగారెడ్డి, జహీరాబాద్ ఆర్డిఓ లు టీజిఐఐసి ప్రతినిధులు ,నిమ్జ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్రం నాచగిరీశుడికి అత్యంత శ్రేష్టమైనది

### అంకురార్పణ చేసిన శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి

### ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త నేతృత్వంలో చక్కటి ఏర్పాట్లు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారికి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం అత్యంత శ్రేష్టమైనది కాగా, ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో వైభవంగా గిరి ప్రదక్షిణం జరిగింది. మొదటగా క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ గురు మధనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు నేతృత్వంలో పాలక మండలి సభ్యులు, సిబ్బంది చక్కటి ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున జరిగిన గిరి ప్రదక్షణలో శ్రీ నారసింహ నామస్మరణతో నాచగిరి, శ్వేతగిరి కొండలు మార్మోగగా, పాల్గొన్న వేలాది మంది భక్తులు భజనలు, ఆధ్యాత్మిక సంబరాల మధ్య తన్మయత్వం పొందారు. అనంతరం పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ఆశీస్సులు అందజేశారు. శ్రీ స్వామివారి చల్లని చూపుతో అంతా మంచే జరుగుతుందని, ముఖ్యంగా భక్తుల కొంగుబంగారమైన, ఆరాధ్యదైవమైన శ్రీ నాచగిరీశుడి అనుగ్రహంతో విశేషమైన శక్తి ఉద్భవిస్తుందని, సిరి సంపదలతో తులతూగుతారని ఆకాంక్షించారు. ముఖ్యంగా స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం అత్యంత ప్రతిష్టాకరమైనది కాగా, గిరి ప్రదక్షణలో పాల్గొన్న భక్తులపై శ్రీ స్వామి వారి సంపూర్ణ ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమని, తద్వారా మానవుడికి ముక్తి మార్గం లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## పరిశుభ్రతపై నగరం పాఠశాల

### మండలంలోనే మొదటి స్థానం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** స్వచ్ఛత పరిశుభ్రత హరిత పాఠశాల కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరానికి గాను నిజాంపేట మండలం నగరం ప్రభుత్వ పాఠశాల మొదటి స్థానాన్ని దక్కించుకుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి అన్నారు. ఆమె మాట్లాడుతూ, పాఠశాల పరిశుభ్రత విషయంలో 61 అంశాల్లో పాఠశాల పురోగతిని పరిశీలించి రేటింగ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రేటింగ్స్‌లో మండలంలోని నగరం తండా గ్రామంలో గల పాఠశాల ఫైవ్ స్టార్ రేటింగ్ తో మొదటి స్థానం లో నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన ఉన్నారు.

## వైభవంగా రేణుకా మాతా అభిషేకం

**ప్రజాపక్షం/కొల్చారం :** ఆది శక్తి పరాశక్తి అయిన రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు శ్రీ నాగరాజు శర్మ తెలిపారు. అమ్మను నమ్ము కుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పంచమ వార్షికోత్సవము అనంతరం 23వ మంగళవారం పురస్కరించుకొని బుధవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యలచే శ్రీ రేణుక ఎల్లమ్మకు అర్చన అభిషేక, అలంకరణ,కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా నాగరాజు శర్మ వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సం ఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, శివ కుమార్ గౌడ్,రామాగౌడ్, వడ్ల ప్రభాకర్,కిరణ్ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన : రాణలో ఓపెన్ హౌస్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఓపెన్ హౌస్ లో భాగంగా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. రిసెప్షన్ సెంటర్, ఎస్సై గది, రైటర్ గది, లాకప్, తో పాటు పోలీసులు వాడే ఆయుధాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి చెప్పారు. అలాగే వైర్లెస్ సెట్ ఏ విధంగా వాడుతారు తదితర విషయాలను వివరించడమే కాకుండా విద్యార్థులతో వైర్లెస్ సెట్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎస్సై వివరించి చెప్పారు. పాపన్నపేట పోలీస్ స్టేషన్ లోనే స్మారక స్థూపం ఎందుకు ఏర్పాటు చేశారని విద్యార్థులు అడగగా గతంలో పోలీస్ స్టేషన్ ను నక్సలైట్లు పేల్చివేసి ఐదుగురు ప్రాణాలను బలిగొన్నందున స్మారక స్థూపంగా దీన్ని నిర్మించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తో పాటు పోలీసు సిబ్బంది పాపన్నపేట ఉపాధ్యాయులు అంజా గౌడ్, రమేష్, విశ్వనాథ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సి.హెచ్ కోనాపూర్ పాఠశాల సందర్శన

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిహెచ్ కోనాపూర్ పాఠశాలను జిల్లా విద్యాదికారి వెంకటేశ్వర్లు , ఎవింఓ బాలయ్య, మండల విద్యాధికారి దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్భంగా వీరు విద్యార్థుల డైలీలను ,ఉపాధ్యాయుల హాజరు , గ్రంథాలయ పుస్తకాలను ,పాఠ్యాంశ బోదనాలను , మద్యాహ్న భోజనము, పార్ట్ 2 పుస్తకాలను అందినివా ,లేవని తెలుసుకోవడం జరిగింది. జిల్లా విద్యాధికారి 10 తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టపడి చదివి, మంచి మార్కులు ,సాధించాలని తల్లిదండ్రులకు సేవలు అందించాలని మంచి క్రమ శిక్షణలో ఉండాలని తెలిపారు. మండల విద్యాధికారి విద్యార్థులకు పార్ట్ 2 పుస్తకాలు పంఫిణి చేశారు.